బీటాకాఫిన్

అన్ని నొప్పులను, జ్వరములను రుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్ర లేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, శ్రీల బహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.

పొట్లం 3 మాత్రలు 1 అణా.

బీటాలాక్స్

సుఖవిరేచనౌషధము

ఇది చాకలెట్ భేదిమాత్రలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి తీర్థశ్రద్ధ నిచ్చును.

పొట్లం 2 బిళ్లలు 1 అణా.

అన్ని చోట్ల దొరకును.

తయారుచేయువారు

BOMBAY TABLET MFG. Co.,

P. O. Box 2092, BOMBAY.

యుద్ధం పూర్వపు ధరలకే

రాళ్లు అమర్చిన లేడీస్ గడియారములు

ఆధునికమైన డిజైనులు. సాధులు మితముగా వున్నవి. ఒక కాశాదాడకు రెండుకంటె యెక్కువ గడియారాలు సప్లయి చేయబడవు. పైను పరిగా చూపను. ప్రతి గడియారమునకు 3 సం॥లు గ్యారంటీ.

నెం. 151

న్యైట్ క్రోమియం కేసు	రు. 35
రోల్డ్ గోల్డ్ (10 సం॥ గ్యారంటీ)	రు. 50
రోల్డ్‌గోల్డ్ (15 రాళ్లు)	రు. 75

నెం. 152

న్యైట్‌క్రోమియం కేసు	రు. 36
పేలురకము	రు. 40
రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ)	రు. 52

నెం. 153

న్యైట్ క్రోమియం కేసు	రు. 33
పేలురకము	రు. 35
రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ)	రు. 48
రోల్డ్‌గోల్డ్ (15 రాళ్లు)	రు. 72



నెం. 154

న్యైట్ క్రోమియం కేసు	రు. 35
పేలురకము	రు. 38
రోల్డ్‌గోల్డ్ (10 సం॥ గ్యారంటీ)	రు. 48
రోల్డ్‌గోల్డ్ (15 రాళ్లు)	రు. 78

ప్యాకింగు, పోస్టేజి 10 అణాలు అదనము. ఏ రెండు గడియారాలైనా ఉచితము. మిరిపిరీ డెలియరీలో నుండి పంపు ఆర్డరులకు పూర్తిసొమ్ము ముందుగా పంపవలెను. అలాటికి వీపీలు అనుమతింపబడవు. పై మే రకములలో నైన స్త్రీల నైజాలకు 12½% అదనము.

PIONEER WATCH CO., (A.P.) Post Box, No. 11428 Calcutta.

'ఎక్సైడ్' కంటె మేలైన బ్యాటరీని నీవు కొనజాలవు

...మిగిలినవన్నీ ఆగిపోయిన తరువాతగూడ యది యింకా పనిచేస్తూ ఉంటుంది.

Exide FOR CARS TRUCKS AND BUSES



లోకల్ డిలర్సు:— ది జనరల్ ఇలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. మౌంట్ రోడ్, మాంబోరోడ్, మద్రాసు. మరియు, బెంగళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

The best treatment for Coughs, Colds, Bronchitis

దగ్గులు, జలుబులు, రొమ్ముపడిశెములకు దివ్యమైన చికిత్స

జలుబులు దగ్గులు, రొమ్ముపడిశెము, యింఫ్లూయంజా, మొదలైన పూపిరితిత్తుల సంబంధమైనట్టియు, జీర్ణకోశమునకు సంబంధించినట్టియు వ్యాధులన్నిటికి ఎంగిర్సు ఎమల్షన్ (Angier's Emulsion) పుత్తమమైన చికిత్సయని సర్వత్రా అంగీకరింపబడినది. అది దగ్గును తగ్గించి, గొంతు పూపిరితిత్తులను బలపరచుటయే కాక, ఆకలిని హెచ్చించి, జీర్ణకోశమును క్రమపద్ధతిలోనుంచి, బలము పుష్టి చేకూర్చును.

ఎంగిర్సు ఎమల్షన్ (Angier's Emulsion) లో జంతువులనూనె లేదు. అది తయారు చేయునప్పుడు చేతితో తాకబడదు. అది అందువల్ల జాతిమత వివక్షత లేకుండా అందరూ వాడదగినది.

కెమిస్టులవద్దను షాపులలోను దొరకును. ప్రత్యేక ప్రతిబంధకములవల్ల నష్టములు మిక్కుడుగా వున్నవి.



ANGIER'S EMULSION

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలము నిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. పేనుకుచేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండియె రీటా వాడుడు.

రీటా ప్రతిబోట దొరకును.

వెల సీసా 15 అణాలు.

RITA HAIR TONIC

చిన్నికథ

"అభిజాత్యం"

"అనుసరణ"

నాపధ్నాలుగోఏట మొదటిసారి నాకు చదావులు కుట్టిస్తానని నూనాన్న తీసుకెళ్లినప్పటినుంచీ నేను ఖాదర్ నెరగుదును. స్కూలులో ఒకప్రక్కగా గుంభనంగా ఉండేది అతనిదు కాణం. బైటికి మంతగా కనబడేవాడు. లోపలికి వెళ్తే మాత్రం, తివాసులూ, నేలమీద దిళ్ళూ పరుపులూ చుట్టూపరిచి ఉండేవి. అనుభవత్తులు ధూపం వాట్లను స్వయంచి గదిఅంతా పాకుతూ ఉండేది.

మా నాన్నగారు లోపలికి అడుగెట్టగానే "సలాం ఆలేఖుం" అని ఖాదరుకు సలాంచేశారు ఖాదరు "ఆలేఖుంఅస్సలాం" అంటూ లేచి దగ్గరకువచ్చి ఆకుర్చీలో పగౌరవంగా, తక్తుమీదికి తీసుకువెళ్లాడు. ఖాదరు గడ్డం నల్లగా ఉన్నా మనిషి తెల్లగా ఉండేవాడు. చుట్టూ బీర్వాలనిండా రకరకాల చదావులూ, చెప్పులూ స్లిప్పర్లూ రకరకాల బూట్లులూ, అనేక విధాలైన పాదరక్షలు, విడివిడిగా చక్కగా అమర్చి ఉండేవి. ఒక బీర్వామాత్రం, కటకటాలులేని కిటికీలోనుంచి బైటికి కనబడుతూండేది.

ఖాదర్ కొట్లో, (కొట్టు అనేందుకే మనసొప్పదు!) పాదరక్షలన్నీకూడా ఒక్కొక్కటే ప్రత్యేకంగా కనబడుతూ, నవనవోన్మేషంగా మిలమిలలాడుతూ ఆత్మలు కలిగి జీవంతో ఉన్నట్లనిపించేవి. చిన్నతనాటి విభ్రమమనుకోండాయా అంటే ఈనాటికీ నాకు వాట్లనుగురించి ఆ అభిప్రాయమే ఉంది. అసలు మనుష్యులాగే ఒకదానికీ ఒకదానికీ పోలికే కనబడేదికాదు. దేనికదే ప్రత్యేకంగా తనొక ప్రత్యేక సృష్టిలాగ ఉండేది. ఖాదరు 'ఆది' తీసుకొని పాదరక్షగాని, అతను స్వయంగా చర్మం సాఫీ చేసి కుట్టని, తయారుచేయని వస్తువుగాని, ఆ పరిసరాల్లో ఉండేదికాదు. ఎవరో పురమాయించినవి తప్ప జోడుఏదీ, ఆ బీర్వాలలో ఉండేది కావు. అప్పటికి ఖాదరు ఆచుట్టుపట్ల ఘరానావారి కందరికి, దేశంలో చుట్టుపట్ల జమీందారులకీ పాదరక్షలు తయారుచేస్తాడని నాకు తెలియదు. అసలాకొట్టు బైటినుంచి చూసిన వాళ్లెవళ్లకీ ఖాదర్ కింత పలుకుబడి ఉందనే తెలియదు. ఏ జమీందారు యిల్లో పాదరక్షలు కావలసినా ఖాదరు తయారు చేయవలసిందే. ఒకదాన్ని పోలినదొకటి ఖాదరు తయారీలో ఉండనే ఉండదు. దేనికదే! ఏ వ్యక్తికోసమని తయారు చేస్తాడో ఆ వ్యక్తి కాలికొలతలకు, దుస్తులకు, రూపానికి తగినట్టుండాల్సిందే. కొన్నికొన్ని ముఖ్యమైన నగిషీ, పాదరక్షలు, ఖాదరు జనానాలకు తయారు చేసినవి చూస్తే, ఎవరికి ఏ విధమైన భావవిభ్రమాలు కలుగుతాయో కూడా చెప్పలేము.

మా నాన్నగారు ఖాదరును చూడగానే "సలాం ఆలేఖుం" అన్నారు. తాసిల్దారు చెప్పులకుట్టేవాడికి సలాం పెట్టడం నాకాశ్చర్యమేసింది. కాని ఖాదరు అంత ధీమాతోనూ అంత నమ్రతతోనూ, "ఆలేఖుం అస్సలాం" అంటూ మమ్మల్ని గౌరవంతో ఆతిథ్య మియ్యటం చూస్తే, ఆ వ్యక్తి, ఏ వృత్తిలో వున్నా అతని కాగౌరవం తప్పదనిపించింది. మేము కూర్చున్నాక గౌరవంతో కూర్చుని, ఖాదరు కుశలప్రశ్నలు ప్రారంభించాడు. ఆఫీసులో పెద్ద గుమాస్తాలను కూడా చికాకుతో కసరుకొనే మా నాన్న ఖాదర్‌తో మాత్రం ఒక నవాబుతో మాట్లాడుతూన్నట్లే మాట్లాడారు.

ఖాదరు కాలికి ఆది తీసుకోటంలోనే ఒక నాజూకు ఉండేది. ముందు పాదం కొంచెం దూరాన్న ఉంచి చేతితో పట్టుకొని, చిత్రకారుడు తన గీసిన చిత్రాన్ని దూరాన్నుంచి చూసినట్లు చూసేవాడు. తరువాత చీల మండలమట్టూ, వేళ్ల కనుపుల దగ్గిరా, చేతి కీళ్లతో నొక్కుతూ పాదంఅంతా స్థూలంగా మనస్సులో చిత్రించు కొంటూన్న రీతులో ఉండేవాడు. కాగితంమీద పాదం అచ్చినప్పుడు కాలి పిక్క దగ్గిరనుంచీ దబాయించి ముందుకు అంగచేసిన విధానంలో కాలు గట్టిగా నిలిపేవాడు. చిన్న పెన్సిలు ముక్కతో అరికాలుచుట్టూ గీత గీస్తుంటే చక్కిలిగింత పెట్టినట్టయి నాకాలు కొద్దిగా కకదిలింది. ఖాదరు కొద్దిగా తల ఎత్తి నా మొగంవంక చూసి మళ్లీ తలదించాడు. అంతే. మళ్లీ పూర్తి అయేదాకా నా కాలు కదలకుండా నరాలు బిగిసిపోయాయి. పాదంకొలతల పూచీ పుల్లలు అతను దాచేదాకా కాలు కదలలేదు. మరి అతనిమాటలో తోషమన్నా లేదు! నిరసన గాయకూడా, ఉత్తమ జాత్యశ్వలక్షణం నేను చూపించిన దుఃఖ-ఉందో, లేదో!

ఖాదరుకు అన్న ఉండేవాడు. ఖాదరును, అన్నను, రూపాన్నిబట్టి గుర్తించటం నాకు మొదట మొదట కష్టమయేది. కాని అన్నలోమాత్రం ఆ చూపులేదు. ఆగాంభీర్యమే తక్కువఉండేదో లేక కాస్తమార్దవమే ఎక్కువఉండేదో! ఆ చూపును బట్టి ఇద్దరిలో ఖాదరును గుర్తించటం నాకు సులువయ్యేది.

ఖాదరుకుట్టిన చెప్పు కరవడమనేది నేనేనాడూ ఎరుగను. ఒకనాడు కొత్తదడావులు కుట్టించుకొన్నతర్వాత ఖాదర్‌తో, ఎడమజోడు కొంచెం నొక్కుతోందన్నాను.

"నొక్కకూడదే!" అని ఖాదరు దీర్ఘంగా మొగం పెట్టాడు. ఎందుకు నోరు జారానా అనిపించింది. కాని మాట అన్నాక అతనితో తప్పించుకొని వెనుకబడటానికి వీలులేదు.

"పిప్పెయ్యండి, కొత్తది ఇస్తాన్" అన్నాడు.

"అబ్బెబ్బె అక్కర్లేదు. కొద్దిగా కాలు నొక్కినట్లుందిగాని నిజంగా అంత ఏమీ నొక్కటంలేదు" అన్నాను.

ఖాదరు జోడు ఒకసారి చేత్తోపుచ్చుకొని లోపలచర్మం మెరుగురాయితోరుద్ది, "హిప్పుమాడండి" అన్నాడు.

ఇంకా పరిగ్గా తొడుక్కోకుండానే "అచ్చా ఇప్పుడు బాగుందని" ఎల్లాగో బలవంతపడ్డాను.

ఒకసారి పట్నంలో హడావిడగా కొన్న కంపెనీ బూట్సులతో ఖాదరు కొట్లోకి నడిచాను. ఖాదరు ఆ బూట్సుల వంక చూసిన చూపూ, "కంపెనీ బూటు" అన్నమాటా ఎందుకో నాకు నామర్దా కలిగించాయి. ఆనవసరంగా తుమార్పణ చెప్పకొంటూన్న వాడిలాగా—

"పట్నంలో చటాలున అవసరంవస్తే తయారుగా ఉన్న వస్తువుకోసం కొన్నాను ఖాదరు" అని చెప్పుకొన్నాను.

"ఆబూటుకి మన్నీ అంటే మర్యాదా లేదు. అందర్కీ ఒకటే! పుట్టిబొమ్మలు పోతాపోసినట్టూ, దేహం, గౌరవం, హేమీ ఉండదు. హసల్ వాట్కీ హాత్మలేదు!" అని తనలో తను అనుకొంటూన్నట్టు గొణిగాడు. ఖాదర్ దృష్టే మనస్సుకు చప్పునపట్టి నాకూ అల్లాగే అనిపించింది. మాట తిప్పించేందుకు తొందరపడి, "ఖాదరు! మెత్తనిచర్మం బూట్సులు శాలా వాలి" అన్నాను.

ఖాదరు స్వయంగా సాపుచేసిన ఒక చర్మంచూపించాడు. పట్టులాగా మెత్తగా ఉంది.

ఒక్కసారిగా నాలుగు జోళ్లకు ఆర్డరిచ్చాను. ఖాదరు ఒకటికి మించి కుట్టడు ఎల్లాగో 2 కుట్టేందుకు ఒప్పించి, డబ్బు ముందరపెట్టాను. ఖాదరు నవ్వి, తయారు కాందే పుచ్చుకోనన్నాడు. మాట్లాడక డబ్బు జేబులో పెట్టాను.

మళ్లీ రెండుమూడేళ్లదాకా ఏమాత్రం పాడుకాని ఆ బూట్సులు తొడుగుకొని, ఖాదరు కొట్లోకిపోయి కొత్తబూట్సులు ఆర్డరియ్యటానికే భయంగా ఉండేది. ఇంకో రకం పేమైనా తొడుగుకొని వెళ్లటానికి అతని చూపంటేనే భయం వేసేది.

తర్వాత మళ్లీ కొన్ని ఏళ్లకి ఖాదరు కొట్లోకి వెళ్లాను. కొట్టంతా పాడుపడిపోయినట్టుంది. బీర్వాలలో మునుపటిలాగా నిండుగా పాదరక్షలు లేవు. ఒకటి రెండు జోళ్లుమాత్రం కొట్టులోనే మానిపోయి, పురుగుయించిన వాళ్లు తీసుకెళ్లటం మర్చిపోయారేమో నన్నట్లు అక్కడే పడి ఉన్నాయి. ఖాదర్ గడ్డం అంతా తెల్లబడిపోయింది. ముగమంతా, వృద్ధాప్యం కన్నా ఇతర కారణాలవల్లే ముడుతలు పడిపోయింది. కుశలప్రశ్నగా అతని అన్నవిషయం అడిగాను. ఖాదరు మొగం పాలిపోయింది. చూపులో మునుపటి ఆ తీక్షత లేదు. "అల్లాకాఖుషీ" అని తలవంచాడు.

సముదాయింపు మాటలుకూడా చేతకాలేదు.

"దవాకీకూడా డబ్బులేక సచ్చిపోయాడు" అని ఖాదరు నిట్టూర్పువిడిచాడు. వెలుగుతూన్న ఒక్కఅగరుబత్తి ఆరిపోతూ కొడిబారుతోంది. అగరుబత్తులతో నిండుగాఉండే, ఆదిమ్మలో ఒక్కటిపగానికి వెలుగుతూంది. అంతవరకు ఆలవాటున చుట్టూచూడలేదు. కొట్టుపగమైపోయినట్లు కనబడింది. బీర్వాలు అన్నీదగ్గిర దగ్గిర సద్ది, కొట్టు ఇరుకుగాఉంది, "ఖాదర్ కొట్టు ఇంతచిన్నదైందేం" అన్నాను. సగంభాగం "ఇజాక్ బ్రదర్సు" అన్న వాళ్ళకద్ది కి చ్చాడు (తర్వాత బైటికివచ్చినప్పుడుగాని, నాకు ఆ ప్రక్కకొట్టు మీదికి దృష్టిపోలేదు. కంపెనీ బూట్సులతో నిండి, పెద్దబోర్డుతో అవతలి సగం ఆక్రమించి ఉంది.)

"ఖాదరు బూట్సులు కావాల" న్నాను

ఒకమూలనుంచి మిగిలిఉన్న పాతచర్మం ఒకటి తీసి దుమ్ముదులిపాడు. చర్మం మాత్రం అతినున్నగాఉంది. ఏదోమృగంచర్మమని పేరుచెప్పాడు. ఖాదరు దరిద్రస్థితి తప్ప ఇంకోటి నామనస్సులో ఎక్కటంలేదు.

నాలుగుజోళ్లు కావాలని ఖాదరు నొప్పించి ఎల్లాగైనా డబ్బిద్దామని డబ్బుముందరపెట్టాను. ఆనీరసంలోనే ఖాదరుచూసిన చూపుతో నా డబ్బు మళ్ళీ నా జేబులోకి వచ్చింది.

ఎనిమిదిరోజుల తర్వాత ఒకపార్సెలూ, బిల్లూ పుచ్చుకొని ఒకడు మాయింటికి వచ్చాడు.

ఖాదరు ఎప్పుడూ బిల్లు పంపలేదు. బిల్లుమాకాను. "ఇజాక్ బ్రదర్సు" అని అచ్చు చీటీమీద, బిల్లుపైపుతో ఇంగ్లీషులో రాసిఉంది. జోళ్ళుమాత్రం ఆ చర్మంవే! ఖాదరు తయారే!

ఆ సాయంత్రం ఖాదరు కొట్లుకేసి వెళ్లాను. ఖాదరు కొట్లేలేదు. "ఇజాక్ బ్రదర్సు" అన్నబోర్డు ఇంకాపెద్దదై వాకిలి ఆక్రమించుకొంది. ఒక క్రాపింగ్ యువకుడు ఆదరణతో నన్నుపిలిచి, "ఏమిశావాలి సార్; మా కంపెనీ బూట్సు చూశారా..." అంటూ మొదలుపెట్టాడు.

"ఖాదర్ లేడా!" అని అడిగాను.

"ఆ ముసలిసాయబ్బా! నాల్గురోజుల క్రితం చచ్చిపోయాడు. పోయేదాకా ఆ జోళ్ళు కుడుతూనే ఉండేవాడు. తిండీ తిప్పలుకూడా లేకుండా తనతప్ప ఇంకోళ్లను ముట్టుకోనిచ్చేవాడుకాడు. మంచి జోళ్లేకుడ్తాడుగారేండి, అంతా ఆలస్యం! ఆగలేక బేరం తగ్గిపోయింది కాంపెనీ మేము కొనేశాము. మాదగ్గిర మంచి బూట్సు లున్నాయి. చూస్తారా..." ఆ ధోరణి అల్లా సాగిపోతోంది.

నాకు కడుపులో పేగులుకదిలి బైటికి వచ్చాను.

ఖాదర్ అన్న "అల్లా కాఖుషీ" అన్న మాట స్మరణకువచ్చింది.

[గాల్స్‌వర్దీ "క్వాలిటీ" అన్నకథకు అనుకరణం[

మద్రాసుప్రభుత్వపు జమీందారీ బిల్లు

అయ్యదేవర కాళేశ్వరరావుగారు

కార్న్‌వాలీస్ వెలెస్లీప్రభువులు, జమీందారీలు, మాన్యాలు, దేశంలో విస్తారంగా స్థాపించకపూర్వం, భూమిదున్నే రైతే అనాది కాలంనుంచీ భూస్వామిగా ఉంటూ, రాజుతో లేక అతని స్థానాన్న ఎవరైనా స్థానికపరిపాలకులుంటే వారితో శిస్తుకట్టుతూ వచ్చేవాడు. సాగుబడిలో తేనిస్థలం యాచతూ బీడుగాని, అడివి, చెరువుపల్లం, కొండతట్టు, పొరంబోకు ఏదైనా గాని గ్రామసాముదాయిక యాజమాన్యంలో ఉండేది. ఈ యీనాందారులు ఈస్టిండియా కంపెనీ ఇచ్చిన సన్నదుల నాధారంగా నేసికొని, పాశ్చాత్య ఈనాం పద్ధతులలో ప్రవర్తించే ఆంగ్ల అధికారులను జడ్జీలను కూడకట్టుకొని, రైతు హక్కులను గ్రామసామూదాయపు హక్కులనూ కూడా కాజేశారు. I. L. R. 23 మద్రాసు కేసులో, బ్రిటిషు ఈనాం విధానం ప్రకారం భూమి సర్వహక్కులూ జమీందారుకుండేటట్టుగా వ్యాఖ్యా మూర్తి చెప్పర్డ తీర్పుచెప్పాడు. కాని న్యాయమూర్తి సుబ్రహ్మణ్య అయ్యరు మాత్రం, మన గ్రామీణ పద్ధతులను పూర్తిగా వివరించి చెప్పి భూమి ఆక్రమణ హక్కు రైతుకే ఉందని తీర్పు చెప్పాడు. కాని ఆయన తీర్పు బీదరైతుకి కేమీ సాయం చేయలేక పోయింది. 1908 సం॥లో మద్రాసు ఎస్టేటులందు ఆస్థ, రైత్వారీ భూమిలో ఆక్రమణలో ఉన్న రైతులకు ఆక్రమణహక్కులు స్థాపించింది. కాని శిస్తుమాత్రం, ఈనాందారు ఇష్టాయిష్టాలమీదే పెర్మనెంట్ సెటిల్‌మెంటు తప్పించని నాటినుండీ పెరుగుతూ వచ్చి, అతగాడికి నానాటికి గ్రామంలో ఇతర బంజరు పోరంబోకు, చెరువుపల్లం, బీడు, అడివి, గనులు, మొదలైన భూములు స్వాధీనంలోకి రాసాగి, ఊరిలో దురధికారం ఎక్కువౌతూవచ్చి, రైతుల నతడు పీడించటం ఎక్కువైంది.

ఇప్పుడు మద్రాసు శాసనసభా కాంగ్రెసు పక్షంవారూ, కాంగ్రెసు మంత్రులు, ఈస్టిండియా కంపెనీ స్థాపించిన ఈ అన్యాయపు దురాగతపు జమీందారీ పద్ధతిని రద్దుచేసి, అనాదిసిద్ధంగా వస్తున్న రైతుహక్కులను, గ్రామసామూదాయపు హక్కులను పునఃప్రతిష్ఠించటానికి తలపెట్టారు. మద్రాసు ప్రజాస్వామ్య ప్రభుత్వము ఈగ్రామసామూదాయిక స్థానంలో నిలచి, గ్రామీణుల అవసరసౌకర్యాల కన్నిటికీ పూచీపడుతుంది. గ్రామపంచా

(తవపేజి చూడుడు)

బహుమూత్రనివార్తిమాత్రలు

బహుమూత్రము ఎంతకాలము నుండి బాధించుచున్ననూ, గ్యారంటీగా గుణము నిచ్చును. ఒకనెలకు సరిపోవుమందు రు. 10/- 15 దినములకు సరిపోవుమందు రు. 6/- పోస్టు ఖర్చులు ప్రత్యేకము. ఆర్డరుతో పగము సొమ్ముపంపవలెను.

Dr. M. V. R. Patrudu

శ్రీ ఆంజనేయ ఆయుర్వేదఫార్మసీ, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం.

ఆతంకనిగ్రహ మాత్రలు

సుప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, దార్ఢ్యము, ధాతుపుష్టికి యీ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బి ఖరీదు రు. 1—4—0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.

దొరకు చోట్లు:
1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడ్, విజయవాడ.
2. ఆనంద్ ఫార్మసీ, మచిలీపట్నం.
3. ఎం. వెంకటనారాయణ, వాచర్లపర్, కాకినాడ.

MEMORY OF Quality STAYS LONG AFTER PRICE IS FORGOTTEN

బ్లడ్‌విటా: నీరసించి బలహీనపరచు వ్యాధులు కన్నిటికి నుపయోగపడును. మన భారతప్రజలలో నూటికి 70 మంది దైనందిన కృత్యములను చేయుచున్నప్పటికి నిజముగా ఆరోగ్యము చెడి, అన్నివిధములైన అంటువ్యాధులు, అస్థిసంబంధమైన వ్యాధులకు లోనగుచున్నారని వైద్యశాస్త్రప్రవీణులు అభిప్రాయపడుచున్నారు. భారతప్రజానీకములో సామాన్యముగా నున్న వ్యాధులు, క్షయ, మలేరియా, కామెర, జ్వరము, ప్రేగులు సంబంధమైనవ్యాధులు, పాలిపోవుట, జీవశక్తిలోపించుట మున్నగునవియై యున్నవి.

బ్లడ్‌విటా: దీనియందు సమపాళ్లలో విటమిన్, ఖనిజద్రవ్యములు, నిరూపితమైన వైద్యగుణము గల అమూల్యములగు దేశీయ ఓషధులు చేరియున్నవి.

బ్లడ్‌విటా: అనగా చేతనత్వము, జవసత్వములు, మంచి ఆరోగ్యము. ఏ వయసులోనైనా, స్త్రీపురుషులు, అన్నిరుతువులలో, వ్యాధులు, అంటువ్యాధులను నిరోధించు శక్తిగలిగియుండుట యని గ్రహింపవలెను. కోరినవారికి వివరములుగల కేటలాగు, డాక్టరు కరపత్రములు పంపబడును.

BLOOD-VITA

MEDICAL RESEARCH LABORATORY

డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, శెంబుదాస్ వీధి, మద్రాసు.

హోల్‌సేలజంట్లు: సెంట్రోరియల్ ఏజన్సీస్, బెజవాడ.

మంచి రికార్డులకు మంచి సూదులు కావాలి

SONGSTER GRAMOPHONE NEEDLES

ల్యాండు చిండ కుండ పూడండి.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరకలకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:

FEDERAL INDUSTRIES,
No. 330, Lahore. 8 (2-70)

CATARACT

Try Dagon's "EYE-CURE" (Regd. a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, worlds wide reputed and tested. Success guaranteed Particulars free Price Rs. 3/- postage A. 12 Kamala Works, (A. P.) Panchpeta, Benga

బహిష్టు ఎంతకాలము నుండి ఏకారణచేత నిలిచినను ఒకటి రెండు రోజులలో "చుంబకి-రేచని" "Chumbaki - Rechani" వల్ల చక్కబడును. ఒక వైద్యప్రవీణునిచే కనిపెట్టబడి గత 30 యేండ్లనుండి జయప్రదముగా గుణమిచ్చుచున్నది. గ్యారంటీ. కంట్రాక్టు గూడ తీసికొనబడును.

ఖరీదు రు 2-12 లు పోస్టేజి; వగైరా అ 12 లు.

సంతాన నిగ్రహం నిరపాయముగా అమోఘముగా పనిచేయు సిద్ధౌషధము "దంపతి సఖి" 'Dampati - Sakha' నెలసరి బహిష్టు క్రమముగానే వుండును. శాశ్వతమునకు రు 4-4 తాత్కాలికమునకు రు 1-8 లు.

Kaviraj M. KAVYATIRTHA,
70, Cornwallis Street, Calcutta.

స్టాకిస్టులు:
మిల్టన్ అండ్ మిల్లర్,
157, బ్రాడ్వే, మద్రాసు.



ఉబ్బసానికి మందు కుదిరింది

ఇన్నాళ్లకి ఈనాటికి

ఉబ్బసపుమందులలో పురోహిత్ శ్వాస్ హరికి యీడైనది మరియొకటి లేదు. దానిని సేవించుటకు మొదలిడిన వెంటనే శ్లేష్మము పలుచబడి, ఊపిరాడకపోవుట సడలి, మలబద్ధకము నివారింపబడును. జీర్ణశక్తి పెంపొంది, క్రమముగా నూపిరితిత్తులకు సత్తువచేకూరి, ఉబ్బసవ్యాధి పూర్తిగ నిర్మూలమగును. శ్వాసహరి సాదా (నీలపుప్యాకింగు) ఉబ్బసము, ఊపిరాడకపోవుట, ప్రొద్దుటి పూట దగ్గు, దీర్ఘరొమ్ముపడిసెము మున్నగు వానిని నయమొనర్చును. మలబద్ధకము, పైత్యప్రకోపము మున్నగువానికి, శ్వాసహరి కాంపౌండు (ఎఱ్ఱని ప్యాకింగు) బాగుగా పనిచేయును. 3, 6, 12 ఔన్సులసైజు, క్రమముగా రూ 3-6, 5-12, 10-0కు అందరు కెమిస్టుల వద్దను దొరకును.

మాన్యపాక్షతర్యు:
డా॥ పురోహిత్ ఫార్మసీ,
కొల్లాపూర్.

PUROHIT SHWAS-HARI DOCTOR'S REMEDY FOR Asthma

బ్రాంచిసెక్రటరీ, మద్రాసు
Mr. కె. పి. నాయక్,
బ్రాంచీలు: కలకత్తా, ఢిల్లీ, అహ్మదాబాదు, సూరత్, బరోడా, పాట్నా, ఇందూరు, పెషావరు, కరాచీ, లాహోరు వగైరా